# కర్నూలు | నంద్యాల వార్త

2 సెప్టెంబర్ , 2024 సోమవారం పేజీలు 4


## సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాలకు అనుమతులు

**- జిల్లా ఎస్పీ బిందుమాధవ్**



**కర్నూలు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** సింగిల్ విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతుల కోసం సులభంగా పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రతే ్యక పోర్టల్ ద్వారా అనుమతులు పొందవచ్చని కర్నూలు జిల్లా గణేష్ విగ్రహ నిర్వాహకులకు, కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాదవ్ ఆదివారం తెలిపారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ఈ సింగిల్ విండో విధానంలో వివరాలను పూర్తి చేసి అనుమతులు పొందాలని జిల్లా ఎస్పీ సూచించారు. అనుమతులను క్యూఆర్ కోడ్‌ను ఉత్సవాలను నిర్వహించే పందిరిలో తనిఖీలకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఎన్ఓసి పత్రం కోసం అనుసరించాల్సిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్‌కు వస్తుంది అక్కడి నుండి ధరఖాస్తుచేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు నిర్వహించే వారు పోలీసుల అనుమతి తీసుకొని వేడుకల యందు ఎటువంటి శాంతిభద్రతల, మతపర సంఘర్షణల సమస్యలకు తలెత్తకుండా ప్రశాంతవాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు. మండపాల వద్ద వాహనాలు పార్కించే చేయకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎటువంటి అనుమానాలు వచ్చినా వెంటనే పోలీస్ అధికారులకు తెలియపరచాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరుకు వినియోగించరాదన్నారు.

## నష్టపోయిన రైతులను.. ఆదుకుంటాం

**- నందికోట్కూరు ఎమ్మెల్యే జయసూర్య**

**పాములపాడు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో భారీవర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని నందికోట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. ఆదివారం మండలంలోని ఇస్కాల గ్రామ సమీపంలోని నీటమునిగిన పంట పొలాలను, భవనాశి వాగు వరద ఉధృతిని ఎమ్మెల్యే జయసూర్య పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్కాల, చెలిమిల్ల గ్రామాలతో పాటు మండలంలోని అయా గ్రామాల్లో దాదాపు 2 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులను క్షేత్రస్థాయిలో పంపి పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తామని తెలిపారు. ఇస్కాల గ్రామానికి వెళ్లెందుక భవనాశి వాగుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపుతామని హామి ఇచ్చారు. అంతే కాకుండా మట్టిమిద్దెల్లో నివాసం ఉన్నవారిని రెవిన్యూ అధికారులు గురి ్తంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎమ్మెల్యే అదేశించారు. అనంతరం భానుముక్కల గ్రామంలోని ఎస్సీ కాలనీలోకి వరదనీరు వచ్చిచేరడంతో ఎమ్మెల్యే జయసూర్య బాధితులతో మాట్లాడారు. వరదబాధితులను ప్రభుత్వ పాఠశాలల్లోకి తరలించి భోజన వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు అదేశించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపీడిఓ గోపికృష్ణ, ఈఓఆర్డీ గంగాధర్, ఎస్ఐ సురేష్‌బాబులు పాల్గొన్నారు.



# నీలంసాగర్ డ్యాంకు.. బారీగా వరద నీరు..!

**: ఇన్‌ఫ్లో 4లక్షలు,అవుట్‌ఫ్లో 4,74 వేల క్యూసేక్కులు**

**: ముమ్మరంగా రెండు జలవిధ్యుత్ కేంద్రాలు ఉత్పత్తి**

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్01, ప్రభాతావార్త** శ్రీశైలం నీలం సాగర్ డ్యాం కృష్ణమ్మ ఉప్పొంగుతుంది. బారిగా వరద నీటితో జలకళను సంతరించుకుంది. బారి వర్షాలు కురియడంతో ఎగువన ఉన్నా జలశయాలు నిండి పోంగిపోర్లుతున్నాయి. రిజర్వయర్ల నీటినిల్వ సామర్థ్యం మేరకు ఉంచుకోని అదనపు నీటిని దిగువ జలశయాలకు నీటిని క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం గంగమ్మ జలసవ్వడులతో గలగలా పారుతూంది. పొంగిపోర్లుతున్న కృష్ణమ్మ అందాలను సందర్శకులను పలుకరిస్తుంది. పరుగులిడుతున్న కృష్ణమ్మ నాగార్జునుని చెంతకు తరలిపోతుంది. ఎగువన ఉన్నా జలాశయాలు ఇప్పటికే నిండుకుండలను తలిపిస్తూన్నాయి. శ్రీశైలం రిజర్వయర్‌కు వరద నీటి ఉధృతి మరింత పెరగడంతో జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 4,06,242 క్యూసేక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది. ఒకోక్క క్రస్ట్‌గేటును 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 30,181 క్యూసేక్కుల నీరు, ఎడమగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి 37,882 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. డ్యాం స్పిల్‌వే, రెండు విధ్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుండి మొత్తం 4,74,305 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. వచ్చిచేరుతన్న వరద నీటిని ఇంజనీర్లు అంచనవేస్తున్నారు. జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తోనికిసులాడుతుంది. ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 3,69,954 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి గుండా 17,964 క్యూసేక్కులు, సుంకేసుల నుండి 4,479 క్యూసేక్కుల నీరు, మొత్తం 3,92,397 క్యూసేక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం ఆదివారం 6గంటల సమయానికి 884.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.3638 టియంసిలుగా నమొదు అయింది. గడచిన ఇరవైనాలుగు గంటల్లో ఏపి జలవిధ్యుత్ కేంద్రంలో 14.577 మీలియన్ యూనిట్ల విధ్యుత్ ఉత్పత్తిని గావించారు. అదే విధంగా తెలంగాణా జలవిధ్యుత్ కేంద్రంలో 16.586 మీలియన్ యూనిట్ల విధ్యుత్ ఉత్పత్తిని గావించారు.



## యం.పి.బైరెడ్డి శబరిని వెతుక్కుంటు.. వస్తున్న పదవులు



**నందికొట్కూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరికి కేంద్రస్థాయి, జిల్లా స్థాయి పదవులు వెతుక్కుంటు వస్తుండ డంతో నాయకులు, కార్యకర్తలు హార్షం వ్యక్తం చేస్తున్నారు. అనూహ్యంగా బిజెపికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన బైరెడ్డి శబరికి నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా టికెట్టు దక్కడం అత్యధిక భారీ మెజార్టీతో పార్లమెంట్ సభ్యురాలుగా ప్రజలు ఆమెను గెలిపించారు. పార్టీ ఆమెకు లోకసభ ఫ్లోర్ లీడరగా నియమించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం నంద్యాల జిల్లా అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ సూప్‌ర్‌వైజరీ బోర్డు సభ్యురాలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లాలో టి.డి.పి.నాయకులు, కార్యకర్తలు హార్షం వ్యక్తం చేస్తు యం.పి.గా తమ నాయకురాలు చేస్తున్న కృషికి పదవులు వస్తున్నాయని వారు తెలిపారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మద్దిలేరు వాగును.. పరిశీలించిన కలెక్టర్



**నంద్యాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నంద్యాల పట్టణం నుండి పి.వి.నగర్ భీమవరం వెళ్ళేదారిలో ఉధృతంగా బ్రిడ్జిపై ప్రవహిస్తున్న మద్దిలేరు వాగును ఆదివారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పరిశీలించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు మద్దిలేరు వాగు బ్రిడ్జిపై రాకపోకలను నిలిపివేస్తూ ఎవరిని అనుమతించవద్దని అధికారులను ఆదేశించారు. కుందూనది వరద ఉధృతిపై ఇరిగేషన్ అధికారులను సంప్రదించి లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆర్డీఓ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.



## నల్లమల అడవిలో మాజీ ముఖ్యమంత్రి హెలిక్యాప్టెర్ ప్రమాదం

# నేటికి 15ఏళ్లు పూర్తి

**: ప్రజలలో చెరగని రాజకీయ ముద్ర**

**: పావురాళ్ల గుట్టలో హెలిక్యాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన వైఎస్సార్**

**: నేడు వర్ధంతి సందర్బంగా ప్రత్యేక కథనం**





**ఆత్మకూరు, సెప్టెంబర్01, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో మాజీ ముఖ్య మంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖం రెడ్డి హెలిక్యాప్టెర్ ప్రమాదంలో మృతి చెంది నేటికి 15ఏళ్లు పూర్తికావచ్చిన సందర్బంగా ప్రజలో చెరగని రాజకీయ ముద్ర వేసుకోని నేటికి ఆ మహనేత జ్ఞాప కాలను స్మరించుకుంటూ సంక్షేమ పథ కాలు, అభివృద్ధి ఆ మహనేతకు గుర్తుగా వైఎస్సార్ స్మృతి వనంపై పాఠకులకు ప్రత్యేక కథనం... 2009 సెప్టెంబర్ 2వతేదిన ఒకవైపుభారీ వర్షాలు మరో వైపు రచ్చ బండా కార్యక్రమా నికి హెలిక్యా ప్టెర్‌లో బయలు దేరిన ఉమ్మడి తెలుగు రాష్ట్రల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖరరెడ్డి నల్లమల అడవులోనే శ్రీశైలం నియోజకవర్గం పరిధిలో ఆత్మ కూరు వన్యప్రాని విభాగంలో వెలుగోడు రేంజ్ పరిధిలోని పావురాల గుట్ట సమీపంలో హెలిక్యాపెక్టర్ ప్రమాదంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. నేటికి ప్రజలో వైఎస్సార్ అభివృద్ధే కనుపిస్తుంది. నేడు వైఎ స్సార్ స్మృతి వనంలో పెద్దఎత్తున్న వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రమాదంజరిగి 15 సంవత్సరాలు పూర్తి కావచ్చిన్నప్పటికి మళ్లీ ఇదే తరహాలోనే గత మూడు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు ఉపందుకొని వరదలు, వాగులు, వంకలు ఉపొంగి జలమైయ్యాయి.

శ్రీశైలం నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు అందు బాటులో ఉండి 15రోజులకు ఒక్కసారి ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి ఇంచార్జీలకు ఆదేశాలు జారీ చేసిన విషయం అందరికి తెలసిందే. నేడు వైఎస్సార్ వర్ధంతి సంద ర్భంగా ప్రజా ప్రతినిధులుగా బాధ్యతలు చేపట్టిన నాయకులు ఈ వేడుకలో పాలో ్గంటారో లేదో వేచి చూడాలి. ఏదిఏమైన్నప్పటికి ప్రజల గుండెలో మహనేతగా గుర్తింపు తెచ్చుకున్న దివంగత వైఎస్సార్ ఆశయాలను ముందుకు కొనసాగించే విదంగా వైసిపి ప్రజాప్రతినిధులు అందుబాటులోకి వస్తారా లేక నియోజకవర్గ ప్రజలను గాలికి వదిలి వేస్తారా అనే విషయంను వేచి చూద్దాం.

## వడ్డెమానులో కూలిన మట్టి మిద్దె



**నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** మండలంలోని వడ్డె మాన్ గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కంసలి సత్యనారాయణకు చెందిన మట్టి మిద్దె కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపో వడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న నియోజ వకర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య వెంటనే వడ్డేమాన్ గ్రామానికి వెళ్లి కూలిన మట్టిమిద్దె ప్రాంతాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు.

## ఉధృతవంగా ప్రవహిస్తున్న వాగులు..ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :మంత్రి పరూక్

**నంద్యాల, సెప్టెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి** జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండ కుండ పోతవర్షాలు కురుస్తున్నాయి దీనితో లోతట్టు ప్రాంతాలు మొత్తం జలమయం అయ్యాయి. దీనితో పాటు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న బారీ అతిబారీ వర్షాల వల్ల కుందూ నది పాలేరు, నల్లవాగు, కప్పలవాగు, మద్దిలేరువాగు ఉగ్రరూపము దాల్చాయి. అందులో బాగంగా నందా ్యల హరిజన వాడను మొత్తం వరద చుట్టుముట్టింది. దీనితో న్యాయశాఖ మంత్రి, యన్‌డియం పరూక్, జిల్లా కలెక్టరు రాజకుమారి వాగును పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదికారులు కూడా సహాయక చర్యలు చేయడానికి సిద్దంగా ఉండలని సూచించారు. అలాగే పాఠశాలలకు కూడ





సోమవారము సెలవు ప్రకటించారు. ముంపునకు గురి అయిన ప్రాంతాలను గుర్తించి సహయక చర్యలు తీసుకోవాలని మంత్రి అదేశించారు. ముఖ్యంగా కుందూ నది ప్రరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నదికి అతి చేరువలో ఉన్న గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అది కారులకు సమాచారము చేరవేస్తుం డాలని చెప్పారు. అలాగే జిల్లాలోని పోలీసులు అప్రమత్తంగా ఉండాలని యస్‌పి అదేశాలు జారీ చేశారు. నంద్యాల మండలంలో బీమవరము పివినగరు ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండములో మహనందికి వెళ్ల బస్సులు బంద్ చేశారు. గాజులపల్లె నుండి మహనంది వెల్లుదారి పూర్తిగా బంద్ చేశారు. వాగు వద్ద బ్యాండుగేజులు ఏర్పాట్లు చేశారు. అలాగే కోవెలకుంట్ల, నుండి తాడిపత్రికి అవుకు వెళ్లు రస్తాలో పాలేరు వాగు ఉధృతం కావడముతో రాక పోకలు పూర్తిగా నిలిపి వేశారు అర్టిసి బస్సులను పూరి ్తగా బంద్ చేశారు. అలాగే బనగానపల్లె నుండి నంద్యాలకు వెల్లు రాక పోకలు కూడా నిలిచి పోయాయి. రాయపాడు వద్ద కుందూ నదిపై నీరు చేరడముతో రాక పోకలు నిలిచి పోయాయి. అలాగే కోవెలకుంట్ల లింగాల రస్తాలో కప్పల వాగు, నల్లవాగు, ఉధృతవగా ప్రవహించ డము రాక పోకలు నిలిచి పోయాయి. మొత్తం మీద బారీ అతిబారీ వర్షాలుప కురుస్తుండముతో అదికార యంత్రాంగము అప్రమత ్తమైన ప్రజలను కూడా అప్రమత్తం చేశారు.

# మండలంలో కుండపోత వర్షం

**- 70.6 మి.మి.వర్షపాతం నమోదు**

**- నీట మునిగిన పంటలు**

**- పలు గ్రామాలకు రాకపోకలు బంద్**

**పాములపాడు, సెప్టెంబరు 1, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షంతో మండలంలో 70.6 మి.మి. వర్షపాతం నమోదు అయింది. రెండురోజుల వ్యవధిలో 10 సె.మి.వర్షం కురియడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మండలంలో తంబాలపల్లి మీదుగా ఇస్కాల గ్రామానికి వెళ్లెందుకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇస్కాల సమీపంలో భవనాశి వాగుకు వరదనీరు పోటెత్తడంతో ఇస్కాల, తంబాలపల్లి, చెలిమిల్ల గ్రామాల్లోని పంటలు నీటమునిగాయి. అంతేకాకుండా వేంపెంట గుండల వాగు, చెలిమిల్ల శుద్దవాగు, జూటూరు ఊట వాగు, బానుముక్కల వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో మొక్కజొన్న, మిరప, పసుపు తదితర పంటలలోకి నీరు ప్రవేశించడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా మండలంలో భారీవర్షం కురువడంతో పలు గ్రామాలకు రాకపోకలు కూడ నిలిచిపోయాయి.





## తుంగభద్ర జలాశయానికి పోటెత్తుతున్న వరద



**హాలహర్వి, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తుతుంది. కర్నాటక ఎగువ ప్రాంతాల్లో శివమొగ్గ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో తుంగభద్ర జలాశయానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోందని డ్యాం అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం జలాశయానికి 39,579 క్యాసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చిందని, డ్యాం నుంచి 15.502 క్యాసెక్కుల నీరు వివిధ దిగువ కాలువలకు విడుదల చేసినట్లు అధికారులు చెప్పారు. జలాశయంలో 1630.67 అడుగుల నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు.

## వరద ప్రాంతాలల్లో సహాయక చర్యలు వేగవంతం

**: మంత్రి అదేశాలతో వివరాలు సేకరిస్తున్న అదికారులు**

**: కుందూ నది పరివాహక ప్రాంతాల్లో పరిశీలన**

**నంద్యాల, హస్పటల్ సెప్టెంబరు 1, ప్రభాతవార్త** బారీ వర్షలు కురుస్తున్న ప్రాంతాలను న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పరిశీలించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడ వలన గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా బారీవర్షాలు కురుస్తున్నాయి. దీ నితో చాలా ప్రాంతాలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి అయ్యాఇ. వాటిని అది వారము న్యాయ శాఖ మంఒత్రి యన్‌యండి ఫరూక్ పరిశీలించారు. అనంతురము అయన వెంట ఉన్న అదికారులకు ముంపు ప్రాంతాలోసహయక చర్యలు వేగవంతము చేయాలని అదికారులకు అదేశాలు జారీ చేశారు. దీనితో అదికారులు ఎక్కడిక్కడ ఉన్న ముంపు ప్రాంతాలను క్షుణంగా పరిశీలించారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ బారీ వర్షాలు కారణంగా నేంద్యాల మరియు పరిసరా ప్రాంతాల్లో కాలువలు నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అందువల ్ల ప్రజలు అప్రమత్గంగ ఉండాలని సూచించారు. తాను స్వయంగా కుందూ నది పరివాహక ప్రాంతాలను పరిశీలించి అదికారులకు తగిన సూచనలు చేశనన్నారు. ప్రజలు ఇంటి వద్దనే ఉండి ముఖ్యంగా చేపలు పట్టువారు నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటము వల్ల అప్రమత్గ ఉండాలని హెచ్చరించారు. అదేవిదముగా ఎలాంటి సమస్యలు వచ్చినా ప్రజలు సత్వరమే అదికారులకు తెలియచేయాలన్నారు. పోలీసులు కూడా ఎప్పటికపుడు అప్రమత ్తంగా ఉండాఇలని మంత్రి సూచించారు. ఈకార్యక్రపమంలో టిడిపి జిల్లా కార్యదరి : ఫిరోజ్, మండల కన్వినరు విశ్వనాదరెడ్డి మిద్దె చిన్నవుశేని బింగుమల్ల శ్యాంసుందలాల ఇదితరుల ఉన్నారు.



## కూలిన మట్టిమిద్దె..



**మిడుతూరు, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూఉలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చాకలి శ్రీనివాసులకు చెందిన మట్టి మిద్దె కూలింది. గత రెండు రోజులుగా జడవానకు తడిసిన మట్టి మిద్దె కూలే సమయంలో ఆ గదిలో ఎవరూ లేకపోవడంతో కుటుంబీకులకు ప్రాణాపాయం తప్పింది. రజక వృత్తి చేస్తూ జీవనం సాగించే తమకు కుటుంబం గడవడమే కష్టంగా ఉందని, తాము ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నామని, వెంటనే ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

# తుంగభద్ర నది తీరం.. ఉరుకుంద ఈరన్న స్వామి విహారం..

**- పల్లకిలో ఊరేగే ఉరుకుంద ఈరన్న స్వామి..**
**- స్వామికి స్వాగతం పలికేందుకు నదీతీర గ్రామాలు సిద్ధం...**
**- తుంగభద్ర నదిలో స్వామి చక్రస్నానం..భక్తుల జన్మ పావనం..**



**కోసిగి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త** కర్నూలు జిల్లాకు పశ్చిమ ప్రాంతమైన కౌతాళంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ ఈరన్న (నృసింహరూపం)స్వామి పల్లకోత్సవం సోమవారం కోసిగి మండలంలోని కందుకూరు ప్రాంతంలోని తుంగభద్ర నదీ తీరంలో అత్యంత భక్తి శ్రద్దలతో ప్రజలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.. శ్రావణమాసంలో నిత్య పూజలను అందుకున్న ఈరన్న స్వామి పల్లకిలో ఊరేగేందుకు సిద్ధం అయ్యారు.. శ్రావణ చివరి సోమవారం ఆనవాయితీ ప్రకారం ఉరుకుంద పుణ్య క్షేత్రములో ఉన్న స్వామి వారిని తెల్లవారు జామునే భక్తులు, అర్చకులు పల్లకిలో తీసుకుని వచ్చి పాత కందుకూరు వద్ద నున్న తుంగభద్ర నదిలో చక్రస్నానం, జలాభిషేకం చేస్తారు. ఉరుకుంద దేవాలయం నుండి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న నదికి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో తీసుకొస్తారు. ఈ సందర్భంగా ఈరన్న స్వామిని పల్లకిలో తీసుకొస్తుండగా స్వామి వారు ప్రయాణం చేసే ఆయా గ్రామాల పరిదిలోని ప్రజలు స్వామి వారికి భక్తి శ్రద్దలతో స్వాగతం పలుకుతారు. పాత కందుకూరు సమీపంలో గల తుంగభద్ర నదిలో జలాభిషేకం, పూజలు, నైవేద్యం అనంతరం తిరిగి ప్రయాణంలో
కందుకూరుకు రావడంతో నదీ తీర గ్రామాలన్ని పండుగను చేసుకుంటారు. దూరంగా ఉండే బందువులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఇంటికి ఆహ్వానించి సంబరాలు చేసుకుంటారు. నదీతీర గ్రామాలైన కామన్‌దొడ్డి, కందుకూరు, అగసనూరు, సాతనూరు, చిర్తనకల్లు, తిప్పలదొడ్డి, అర్లబండ, హాల్వి, వల్లూరు, గుడికంబాల, తదితర గ్రామాలలో ఉత్సవాలు జరుపుకుని, పిండి వంటలు చేసుకుంటారు. ఇక కందుకూరులో గ్రామస్తులు ఉత్సాహంగా జాతరను చేసుకుంటారు. ఈ జాతర సందర్భంగా గ్రామంలో పరుగు పందెం, లాంగ్‌జంప్, హైజంప్, భారీ రాతి గుండ్లను ఎత్తుట, బరువులు మోయిటలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి వారు జలాభిషేకం కోసం కోసిగి మండలంలోని తుంగభద్ర నదికి రావడంతో ఉరుకుంద పుణ్యక్షేత్రంలో ఉన్న ఈరన్నస్వామి దేవాలయంను ఆరోజు మూసివేస్తారు. దీంతో భక్తులు దేవాలయం బయటే పాదపీఠం వద్ద తమ ముడుపులు చెల్లించుకుంటారు..శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో ఈ ప్రాంతంలోనే భక్తులు తమ చివరి మొక్కులు తీర్చుకుంటారు.. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తాధులకు కర్నూలుకు చెందిన సోమేష్ అనే భక్తుడు ప్రతి సంవత్సరం ఉచిత అన్నదానం చేపట్టడం జరుగుతోంది.. ఈ ఉత్సవాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ నేతృత్వంలోఎస్ఐ చంద్రమోహన్ పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో పురాతన దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర గుడి ఉండడంతోఈ ప్రాంతంలో ప్రవహించే తుంగభద్ర నదిలోనే ఉరుకుంద ఈరన్న స్వామి జలాభిషేకం చేయడం విశేషం..దీంతో పురాతనమై దేవాలయంశ్రీరామలింగేశ్వర గుడిని కందుకూరు గ్రామ పెద్దలు బెట్టన్నగౌడ్ గుడిని ఆధునీకరణ చేపట్టారు..గుడికి పూర్వవైభవం తీసుకొచ్చి ప్రతి సంవత్సరంజాతర ఉత్సవాలను నిర్వహించి భక్తి సామరస్యాన్ని చాటి చెప్పుతున్నారు..

# చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందించండి

**-ఇంచార్జ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్.యల్.భాస్కర్**
**- (వార్తకు స్పందన) వెల్దుర్తిలో జ్వరాలతో అల్లాడుతున్న చిన్నారులు శీర్షికకు స్పందించిన జిల్లా కలెక్టర్...**
**- ఫీవర్ సర్వేను చేపట్టి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి...**
**- వెల్దుర్తిలో9 మందికి,ఎస్.బోయినపల్లిలో1,రామళ్లకోటలో ఒక్కరికి జ్వరాలు రాగా వెల్దుర్తి సిహెచ్‌సిలోనే వైద్యసేవలు పొందుతున్న వైనం..**
**- ఆగస్టు 29న ముగ్గురు,30న ఒకరు,31న 5గురు,సెప్టెంబర్1న ఇద్దరు సిహెచ్‌సిలో అడ్మిట్ అయ్యారు..**
**- వెల్దుర్తి పట్టణంలోని పలువార్డులలో పారిశుద్ధ్యపనులు..**



**వెల్దుర్తి,సెప్టెంబర్1,ప్రభాతవార్త :** వెల్దుర్తిలో జ్వరాలతో అల్లాడు తున్న చిన్నారులు అనే శీర్షికన వార్త తెలుగు దినపత్రికలో వచ్చిన వార్తకు కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాష స్పందించారు. జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఇంచార్జ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్.యల్. భాస్కర్ ఆదివారం వెల్దుర్తి సిహెచ్‌సిని ఆకసి ్మక తనిఖీ చేశారు.జ్వరాల బారిన పడిన చిన్నారుల కేసీట్‌ను పరిశీలించి వారి తల్లితండ్రులతో మాట్లాడారు.మీ పిల్లలకు ఎప్పటి నుంచి జ్వరం వచ్చింది,వాంతులు ఏమైనా అయ్యాయా,దగ్గు,జలుబు ఉందా అని అడుగగా వెల్దుర్తికి చెందిన 5 సంవత్సరాల సుజిత్‌కు గత 2 వారాలుగా దగ్గు,జలుబు,జ్వరం ఉందని తల్లితండ్రులు తెలుపగా పరీక్షించి ఎక్స్‌రే తీయించాలని అనంతరం తగు మందులతో వైద్యసేవలు అందించాలని వైద్యులు డాక్టర్.రంగస్వామిని,పిజి వైద్యురాలిని ఆదేశించారు.అదేవిధంగా వెల్దుర్తి ఎస్సీ బాలుర వసతిగృహంలో చదువుతున్న రాజు అనే విద్యార్థి జ్వరంతో అడ్మిట్ కాగా అతనికి రక్తకణాలు తక్కువగా ఉన్నాయని డెంగ్యూ లక్షణాలతో జ్వరం ఉన్నట్లు ఇక్కడి వైద్యులు తెలిపారని ఆ విద్యార్థి తల్లితండ్రులు డిఎంఅండ్‌హెచ్ఓతో అన్నారు.వెల్దుర్తి రాణితోటకు చెందిన ఏడాదిన్నర పాప ప్రణవి గత 3 రోజుల కిందట జ్వరంతో చేరిందని తెలుసుకున్నారు.వెల్దుర్తికి చెందిన జశ్వంత్,విష్ణులు సైత ం వైరల్ జ్వరాలు,టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుతూ సిహెచ్‌సిలో చికిత్స పొందుతున్నట్లు డిఎంఅండ్‌హెచ్ఓ గుర్తించారు.ఆగస్టు 29న ముగ్గురు,30న ఒకరు,31న 5గురు,సెప్టెంబర్1న ఇద్దరు వైరల్ జ్వరాలు,టైఫాయిడ్,రక్తకణాలు తక్కువగా ఉండడం,వాంతులు,విరేచనాలతో వెల్దుర్తి సిహెచ్‌సిలో అడ్మిట్ అయ్యారని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్.యల్.భాస్కర్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా వాన నీరు,మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని వడబోసి త్రాగాలన్నారు.దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధులపై వైద్యసిబ్బంది ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టాలన్నారు.ఫ్రైడేను డ్రై డే గా కార్యక్రమం చేపట్టాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు.గత 4 రోజుల నుంచి వెలు ్దర్తి, రామళ్లకోట,ఎస్.బోయినపల్లి,క్రిష్ణగిరి మండల ప్రజలు సైతం ఇక్కడకు(వెల్దుర్తి సిహెచ్‌సి)కి జ్వరాలతో వచ్చి వైద్యసేవలు పొందుతుండగా ఇక్కడ వైద్యఆరోగ్యశాఖ సంబంధిత సిబ్బంది మాత్రం డిఎంఅండ్‌హెచ్ఓతో వెల్దుర్తిలో జ్వరాలే లేవనడం ఆశ్చర్యకరం.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్.నవీన్,డాక్టర్.రంగస్వామి,డాక్టర్.భువనతేజ,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గత 4 రోజుల నుంచి సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్న వారి వివరాలుః-**
ఆగస్టు29న వెల్దుర్తికి చెందిన స్వప్న(వాంతులు,విరేచనాలు), పూజ(వాంతులు), సరస్వతి(జ్వరం), ఆగస్టు30న వెల్దుర్తి రాణితోటకు చెందిన ఏడాదిన్నర పాప ప్రణవి(జ్వరం),ఆగస్టు31న 9 సంవత్సరాల చిన్నారి జశ్వంత్ (జ్వరం),ఎస్.బోయినపల్లికి చెందిన 8 సంవత్సరాల చిన్నారి గీతాంజలి(జ్వరం),వెల్దుర్తికి చెందిన 10 సంవత్సరాల విష్ణు(జ్వరం),వెల్దుర్తికి చెందిన హైమావతి(జ్వరం),రామళ్లకోటకు చెందిన వెల్దుర్తి ఎస్సీ హాస్టర్ విద్యార్థి రాజు(జ్వరం,రక్తకణాలు తక్కువగా ఉన్నాయి),సెప్టెంబర్1న ఎస్.బోయినపల్లికి చెందిన 9 సంవత్సరాల మధుప్రియ(జ్వరం),వెల్దుర్తికి చెందిన 5 సంవత్సరాల సుజిత్(జ్వరంతో) వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్నారు.

**- వెల్దుర్తిలోని పలువార్డులలో పారిశుద్ధ్యపనులు...** వెల్దుర్తి పట ్టణంలోని పలు వార్డులలో ఆదివారం వైద్యసిబ్బంది,ఆశాకార్యకర్తలతో కలిసి గ్రామపంచాయతీ కార్మికుల చేత పారిశుద్ధ్యపనులు చేయించారు.మురికికాల్వలు శుభ్రం చేయించారు.బ్లీచింగ్‌పౌడర్ చల్లించారు.



# కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి శ్రీలక్ష్మి కౌలుట్ల స్వామిని సదర్శించుకున్న

-మంత్రాలయం ఎమ్మెల్యే



**దేవనకొండ సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి కౌలుట్ల చెన్నకేశవస్వామి వారిని ఆదివారం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దంపతులు,మంత్రాలయం ఎంపీపీ వై.గిరిజమ్మ,మంత్రాలయం వైసీపీ ఇన్‌చార్జి వై.ప్రదీప్‌రెడ్డి,గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి భార్య మరియు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కుమారుడు వై.భీమిరెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు.అలయ ఛైర్మన్ ఆర్.హనుమంతరెడ్డి మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు వారికి స్వాగతం పలికి దుశ్శాలువాలతో పూలమాలలతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ మా ఇలవేల్పు కౌలుట్ల స్వామి వారికి ప్రతి సంవత్సరం 2,3 సార్లు దర్శించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబరు ఆర్.వెంకటేశ్వరరెడ్డి,పండితులు పులికొండ స్వామి,టెంపుల్ ఉద్యోగులు సురేష్,వైసీపీ నాయకులు రామకిష్టారెడ్డి,వెంకట సత్యం,ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు సెలవు

**పగిడ్యాల, సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీవర్షాల కారణంగా జిల్లాలో వాగులు వంకలు పొంగిపొరలడంతో విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకుసోమవారం సెలవు ప్రకటిస్తూ నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారనీ మండల విద్యాధికారి పి.సుభాన్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విదా ్యర్థులకు ఎటువంటి తరగతులు నిర్వహించరాదనీ వసతిగృహాల్లు ఉన్నా పాఠశాలలు కూడా ఎటువంటి తరగతతులు నిర్వహించరాదన్నారు. విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవనీ జిల్లా విద్యాధికారి కె.సుధాకరెడ్డి ఆదేశించారన్నారు. వర్షాలను దృష్టిలోవుంచుకుని విద్యార్థుల క్షేమం, భద్రదత దృష్ట్యా ఈసెలవు ప్రకటించినట్లు మండల విద్యాధికారి పి.సుభాన్ తెలిపారు.

# గ్రామీణా ప్రాంతాల్లో రాష్టస్థాయి క్రీడలు నిర్వహించడం గర్వకారణం..

**- డి.బెళగల్‌లో రాష్ట్రస్థాయి ల్యాక్రోస్ క్రీడల పోటీలు ప్రారంభం..**





**డి.బెళగల్(కోసిగి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త** రాష్ట్రస్థాయి క్రీడలను గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ఎంతో గర్వకారణమని, ఈలాంటి పోటీలను నిర్వహించేందుకు గ్రామానికిచెందిన విజేత యూత్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చిందని ల్యాక్రోస్ క్రీడల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మునికృష్ణయ్య అన్నారు.. ఆదివారం కోసిగి మండల పరిధిలోని డి.బెళగల్ ఉన ్నత పాఠశాల మైదానంలో విజేత యూత్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిల్యాక్రోస్ ఆటల పోటీలను నిర్వహించారు.. ఈ పోటీలకు రాష్ట్రంలోని శ్రీకాకుళం, చిత్తూరు, నెల్లూ ్లరు, వైజాగ్, అనంతపురం, కర్నూలు, విజయనగరం, ప్రకాశం, బాపట్ల, చిత్తూరు, తిరుపతి, గుంటూరు, ఒంగోలు, కడప, విజయవాడ,తదితర జిల్లాల నుంచి అండర్-17 క్రీడాకారులు హాజరయ్యారు..ఈ పోటీలకు ముఖ్య అతిధిగా హాజరైన కోసిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం, పీడీ ఖలీల్ అహ్మద్ క్రీడలను ప్రారంభించారు.. అనంతరం జరిగిన ఈ ల్యాక్రోస్ క్రీడలపోటీల సభలో ల్యాక్రోస్ క్రీడల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మునికృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సురేంద్రరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలోఈ ల్యాక్రోస్ క్రీడా అనేది అరుదుగా ఆడుతారని, ముఖ్యంగా కర్రకు జాలి వేసి బాల్‌ను గోల్‌లోకి వేయాల్సి ఉంటుందని, ఇది చాలాకష్టంతో కూడాకున్న క్రీడా అని అనా ్నరు..కాగా ఈ క్రీడా పోటీలను రాష్ట స్థాయిలో నిర్వహించేందుకు కోసిగి మండలంలోని డి.బెళగల్‌హైస్కూల్ పీడీ శివ కోరిక మేరకు ఈ ప్రాంతంలో ల్యాక్రోస్ పోటీలను నిర్వహించేందుకు అధికారులతో అనుమతి తీసుకుని ఈ క్రీడలను నిర్వహిస్తున్నామనా ్నరు..ఈ క్రీడా పోటీలను నిర్వహించేందుకు సహకరించిన విజేత యూత్ గ్రూప్ సంస్థకు కూడా ప్రభుత్వం తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామనా ్నరు.. అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను గ్రామ పెద్దలు,నాయకులు, విజేత యూత్ సభ్యులు పరిచయం చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తరుపున రామయ్య, హైస్కూల్‌విద్యాకమిటీ ఛైర్మన్ తిక్కప్ప, ప్రాథమిక పాఠశాల ఛైర్మన్ వీర నాగన్న, ఉపసర్పంచ్ పాండురంగ గ్రామ నాయకులు సిద్దప్పగౌడ్, విజేత యూత్ అధ్యక్షులు నాగరాజు, సలహాదారులు సాల్మన్, గడ్డం వీరేష్, ప్రభాకరరెడ్డి, గోపాల్, బసవ, తిరుమలేష్, తదితరులుపాల్గొన్నారు..

# కాలానుగుణంగా వచ్చు వ్యాధులతో (సీజనల్) జాగ్రత్తలు పాటించండి

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః** కాలానుగుణంగా వచ్చు వ్యాధులకు (సీజనల్) వ్యాధులకు సూచనలు, సలహాలను పాటించి మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు కొన్ని సూచనలు పాటించాలి. ప్రతి ఒక్కరు తాగునీటిని కాచి చల్లార్చిన తరువాత మాత్రమే తాగవలెను. ప్రతిరోజు ఇంటియందు అప్పటికప్పుడు తయారుచేసినటువంటి ఆహారాన్ని మాత్రమే భుజించాలి.వండినటువంటి ఆహారంపై శుభ్రమైన మూతలు ఉంచాలి.మీ ఇంటి యందు దోమలు కానీ, ఈగలు కానీ, క్రిమ కీటకాలు లేకుండా ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రతిఒక్కరు బయట వండినటువంటి ప్రదేశంలో గానీ,చిరుతినలను, (జంక్ ఫుడ్) గాని తినుటకు వీలైనంతవరకు దూరంగా ఉండడానికి ప్రయత్నించండి, ప్రతిరోజు విడిచిన బట్టలను శుభ్రంగా ఉతికి బాగ ఆరిన తరువాత వాటిని ధరించవలెను. మీ ఇంటి పరిసరాల్లో ఎలాంటి చెత్త మరియు చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొనవలెను. మీకు ఎలాంటి ఆరోగ్యసమస్య వున్నా దగ్గరలోని పిహెచ్‌సి లేక యుహెచ్‌సి లేక మరియే ఇతర ప్రభుత్వ వైద్యశాల యందు గానీ సమాచారం ఇచ్చి మీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా జిల్లా వైద్యాధికారి కోరారు.

# జిల్లాలోనే నందికొట్కూరు బిజెపి సభ్యత్వం ప్రదమ స్థానంలో ఉండాలి



**నందికొట్కూరు,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** జిల్లాలోనే నందికొట్కూరు బిజెపి సభ్యత్వం నమోదు ప్రదమ స్థానంలో ఉండాలని జిల్లాల కార్యదర్శి గూడూరు రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో వడ్డే వేణుగోపాల్ ఆధ్వర్యంలో 2024 సభ్యత్వ నమోదులో భాగంగా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యదర్శి మాట్లాడుతు దేశంలో అతిపెద్ద సభ్యత్వం గల రాజకీయపార్టీ ఒక్క బారతీయ జనతా పార్టీ మాత్రమే అలాంటి పార్టీలో మనం సభ్యత్వం తీసుకోవడం అదృష్టంగా బావిచాలి. రాష్ట నాయకత్వం మనపై నమ్మకంతో అప్పగించిన సభ్యత్వాల సంఖ్య అత్యధికంగా చేయాలని పట్టణంలోని 31 మంది బూతు అధ్యక్షులకు సూచించారు. సెప్టెంబర్ రెండవ తేదీన దేశ ప్రధాని సభ్యత్వం తీసుకుంటారని, మూడవ తేదీ నుండి సభ్యత్వం అందరు స్వీకరిస్తారని, బూతుకు 200 నుండి 400 వరకు సభ్యత్వాలు చేయాల్సిన భాధ్యత సభ్యులపై ఉందని కావున అందరు కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గం సభ్యులు కృష్ణయాదవ్, పోలిశెట్టి ఈశ్వర్‌ప్రసాద్, గడ్డాలే శ్రీకాంత్, కర్ణ మధుకుమార్, రాజశేఖర్, మాలిక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# 60లీటర్ల నాటుసారా పట్టివేత



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట మరియు చింతలాయిపల్లె గ్రామాల సమీపంలో సారా విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వీరి వద్ద నుండి 60 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని సీఐ రమేష్ బాబు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే అవుకు మండలం కొండమనాయునిపల్లె గ్రామానికి చెందిన బాలన్న మరియు నాయునిపల్లె గ్రామానికి చెందిన సుబ్బరాయుడు మరియు చింతలాయిపల్లె గ్రామానికి చెందిన శ్రీరాములు అనే ముగ్గుర్ని అరెస్ట్ చేసినట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు.

# మాసశివరాత్రి సందర్బంగా యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు కళ్యాణం



**బనగానపల్లె, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఆదివారం మాసశివరాత్రి సందర్భంగా సాయంత్రం 6గంటలకు శ్రీ ఉమామహేశ్వరస్వామి కళ్యాణం నిర్వహించినట్లు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ముందుగా స్వామి అమ్మవార్లను అందంగా అలంకరించి ప్రదోషకాల ప్రత్యేక పూజలు నిర్వహించి శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్లకు కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ బర్త్ డేకు మొక్కలు నాటే కార్యక్రమం

**అవుకు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అవుకు పట్టణంలోని జనసేన నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్త్‌డే సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. పవన్ అభిమానులు అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన కార్యక్రమాలు ఏ ర్పాటు చేస్తున్నారని డిప్యూటి సిఎం ఇచ్చిన పిలుపు మేరకు అవుకు పట్టణంలో జనసేన నాయకులు అజిత్‌రెడ్డి, ఎవి ప్రసాద్, ఎంసి రాము, అల్లు చిన్న, శివరాములు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి వెండి బకెట్ విరాళం



**బనగానపల్లె, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రాజంపేట వాస్తవ్యులు ఎన్.భార్గవ మనోహర్ 580.600గ్రాముల గల వెండి బకెట్‌ను దేవస్థానం కార్యనిర్వహణాధికారి కామేశ్వరమ్మకు, ఆలయ అర్చకులు, ఆలయ వేదపండితులకు ఆదివారం అందజేసి తమ ఉదాతరను చాటుకున్నారు. వెండి బకెట్ విలువ సుమారు రూ.52,254లు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దాతలచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి ఆలయ మర్యాదలతో శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# సెప్టెంబర్ 1ని రైతాంగ డిమాండ్ డే గా ప్రకటించాలి



**బనగానపల్లె, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బనగానపల్లె పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలో సెప్టెంబర్ 1ని రైతుల డిమాండ్ డేగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(ఏఐకేఎస్) నంద్యాల జిల్లా నాయకులు ఆవుల సుబ్బారెడ్డి జెండాను ఆవిష్కరించారు.అనంతరం రైతు సంఘం జిల్లా నాయకులు సుబ్బారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు మాట్లాడుతూ రైతు సోదరుల్లారా కేంద్ర ప్రభుత్వం ఎని ్నకల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచకుండా మోసగిస్తుందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపద, బ్యాంకు, ఎల్ఐసీ వంటి సంస్థలను అన్నింటిని అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు అప్పజెబుతూ కార్పొరేట్ కంపెనీలకు లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్‌లను తెచ్చిందన్నారు. రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసినా మరొక రూపంలో వాటిని అమలు పరుస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయతీలు ఇచ్చి ప్రభుత్వం సామాన్యుల నిత్యవసర వస్తులన్నింటిని పై జీఎస్టీ పేరుతో పన్నులు పెంచిందన్నారు. గత 12ఏళ్లల్లో బీజేపీ అనుసరించిన విధానాల వల్ల అదానీ, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాల్లో చేరారని పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు 1.50లక్షల మంది బలవన్మరణం పాలయ్యారన్నారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్వాసితుల నష్టపరిహారం, పునరావాసం తమకు సంబంధంలేదంటుందని తెలిపారు. రాజధాని నిర్మాణానికి పట్టెడు మట్టితో సరిపెట్టిందన్నారు. కృష్ణా జలాలల పంపిణీలో రాష్ట్రాని ద్రోహం తలపెట్టిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తుందని, అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. సత్వర సమస్యల పరిష్కారానికి రైతాంగ డిమాండ్ స దేగా ప్రకటించాలని తెలిపారు. రైతుల రుణాలు మాఫీ చేయాలని, కేరళ తరహాలో రుణ ఉపసంహరణ చట్టం తేవాలన్నారు. విద్యుత్ చట్టసవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలి, సాగులో ఉన్న కౌలు రైతులకు నష్టపరిహారం, బీమా సౌకర్యం ఇవ్వాలని, కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్ర హక్కులను కాపాడాలని, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వెంటనే ఇవ్వాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వెంటనే చేపట్టాలి, అలగనూరు, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లను గరిష్ఠ నీటి సామర్థ్యంతో నింపాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు రూ.10వేలు పింఛన్ సౌకర్యం కలి ్పంచి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య, ఏఐటీయుసీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బాలకృష్ణ, చేతివృత్తిదారుల సంఘం నాయకులు శివనాగయ్య, రైతు సంఘం నాయకులు ఇమామ్‌లు, రవి, సీపీఐ నాయకులు ఉసేని, రైతులు నల్లబోతు ఉసేని, గంగన్న, చంద్ర, నాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# హాలహర్విలో 96 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి



**హాలహర్వి, సెప్టెంబర్01, ప్రభాతవార్త;** హాలహర్వి మండలంలో వృద్ధాప్య, వితంతువులు, వికలాంగులు తదితర పింఛన్ల పంపిణీ 96 శాతం పూర్తి అయినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ మల్లికార్జున ఆదివారం విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయం ఉద్యోగుల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని ఆయన తెలిపారు. మండలంలోని 4,485 పింఛన్లు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 96 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. మిగిలిన పింఛన్లు పంపిణీ సోమవారం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆనంద్, నిరంజన్‌కుమార్, ఈరన్న, రామాంజనేయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీమఠానికి రూ.2 లక్షలు విరాళం

**మంత్రాలయం,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఓ భక్తుడు రూ.2 లక్షలు విరాళం ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు రాజమండ్రి పట్టణానికి చెందిన భక్తుడు జాగిర్దార్ భీంసేన్‌రావ్ అనే భక్తుడు రూ.2 లక్షలు,విరాళం సమర్పించినట్లు పేర్కొన్నారు.ఉచిత అన్నదానానికి ఈ నగదు విరాళం అందించారన్నారు.వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించినట్లు తెలియజేశారు.

వార్త



# అంతర్జాతీయ రెడ్ల ఐక్యతకు కృషి చేద్దాం -బైరెడ్డి

**- అట్టహాసంగా అఖిల భారత రెడ్ల ఐక్యవేదిక ఆత్మీయ సమావేశం**

**నంద్యాల, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** అంతర్జాతీయ రెడ్ల ఐక్యతకు కృషి చేద్దామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలోని రాజారెడ్డి ఫంక్షన్ హాలులో అట్టహాసంగా అఖిలభారత రెడ్ల ఐక్యవేదిక ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతు కొందరు నాన్‌రెడ్ల వల్ల నిజమైన రెడ్డి కుల మనుగడకే ప్రమాదం ఏర్పడిందని, ప్రపంచ దేశాలలోని రెడ్డి కుల భంధువులనుఐక్యం చేసి భవిషత్ రెడ్డి జాతి మనుగడకు ప్రతిరెడ్డి బిడ్డ అంకిత భావంతో పనిచేయాలని, పౌరుషానికి త్యాగానికి, దాన ధర్మాలకు రెడ్లు ప్రతీక అని ఆయన తెలిపారు. ఐక్యత ప్రతిఒక్కరిలో రావాలనిఉయ్యాలవాడ నరసింహారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొనిఆయన పోరాటం మొదట మహామ్మదీయులపై దండయాత్ర చేసి గెలుపొంది తర్వాత బ్రిటిష్ వారితో పోరాడి వీర మరణం పొందార న్నారు. చత్రపతి శివాజీ కంటే 300 సంవత్సరాలు ముందు మన రాయలసీమ ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దండయాత్ర చేసి విజయాలు సాధించారిని తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒక గ్రామ సభలో దళితుల అమ్మాయి సభ ముందుకు రావడంతో అమ్మాయి ఎవరు అని వాకబు చేయడంతో గ్రామ పెద్దలందరు దళిత అమ్మాయి అని చెప్పడంతో అమ్మాయిని నేను ఇంటికి తీసుకెళ్ళి వైద్య చికిత్సలు చేయించి అమ్మాయికి అవసం మైనటువంటి ఉన్నత విద్యను అంధించానని ప్రస్తుతం ఆ అమ్మాయి బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యగం చేస్తుందని వచ్చే నెలలో వివాహం జరగనుందని దానగుణం మంచితనం రెడ్లకే ఉందని బైరెడ్డి తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, అన్నదాత బుడ్డా వెంగళరెడ్డి, యోగి వేమారెడ్డి, కంటి మల్లారెడ్డి తదితరుల స్ఫూర్తితతో మనమందరం ముందుకు సాగాలని, వైద్య, ఇద్యఅందరికి సహాయం అంధించాలని, రెడ్డి కులంలో కూడా పేదవారు ఉన్నారని అందరికి సహాయం చేస్తూ ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి భక్త మల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చారిటబుల్ అధ్యక్షురాలు సుమతిరెడ్డి, అఖిలభారత రెడ్ల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ పట్నం సురేంధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు సుహాసిని, నంద్యాల శ్రీరామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి, ఎస్.వి.ఆర్.ఇద్యా సంస్థల అధినేత వెంకటరామిరెడ్డి, రెడ్ల సంక్షేమ సంఘం



రాష్ట్ర ఉపాధ్యాక్షులు బిద్రు ప్రతాపరెడ్డి, సీనియర్ జర్నలిస్టు మారం జనార్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షంకు తడిసిన వేరుశనగ పంటను పరిశీలించిన -జాయింట్ కలెక్టర్

**గోనెగండ్ల సెప్టెంబరు 1 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్లతో మండల పరిధిలోని గంజహళ్లి,రాళ్లదొడ్డి గ్రామాలలో వర్షంకు తడిసిన వేరుశనగ పంటలను జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నవ్య మాట్లాడుతూ వర్షాలు తగ్గేవరకు వేరుశనగ పంటను ఎటువంటి కోతలు పెట్టుకోవద్దని తెలిపారు. అలాగే వ్యవసాయ అధికారులు,రైతు సేవ కేంద్రాల సిబ్బంది రైతులకు అ ందుబాటులో ఉండి వివిధ పంటలలో ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు ఏఏ జాగ్రతలు తీసుకోవాలో రైతులకు తెలిపాలని ఆమె సూచించారు.అలాగే పత్తి పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆదోని ఆర్డిఓ విశ్వనాథ్, ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి,తహశీల్ధార్ కుమారస్వామి, గోనెగండ్ల మండల వ్యవసాయశాఖ అధికారిని శ్రీమతి హేమలత,రైతు సేవ కేంద్రం సిబ్బంది మహేంద్ర,సచివాలయం వీఆర్వోలు కిశోర్,మల్లికార్జున రైతులు పాల్గొన్నారు.



## నేడు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్



**నంద్యాల,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఈ నెల 2వ తేదీన సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి ఆదివారం ప్రకటించారు. భారీ వర్షాలు కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సెలవు ప్రకటించిందని వారు తెలిపారు. విద్యా సంస్థల యాజమాన్యం ముందస్తుగా విద్యార్థులకు సమాచారం ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని, ఎవరైన పాఠశాలలు నడిపితే తగు చర్యలు తీసుకొనబడుతందని తెలలిపారు. మండల విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## నేడు పి.జి.ఆర్.ఎస్. ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

**నంద్యాల,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** ఈ నెల 2వ తేదీన నంద్యాల కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం దాౖరా ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించనున్నట్లుగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రజల నుండి ఫిర్యాదులు స్వీరించే పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు జిల్లా అధికారులందరు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

## వర్షం.. రైతన్నను ముంచుతుంది

**- పత్తి పొలాల్లో నిలిచిన వర్షం నీరు**

**- రాలిపోతున్న పత్తి కాయలు**

**- వర్షంకు తడిసిన వేరుశనగ పంట**



**గోనెగండ్ల సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ముసురు కోవడంతో పత్తి,ఉల్లి, వేరుశనగ పంటకు తీవ్రనష్టం వాటిల్లితుంది.శనివారం తెల్లవారు జామున కురిసిన వర్షం కారణంగా గంజహళ్లి, గోనెగండ్ల, ఐరన్‌బండ, ఎన్నెకండ్ల,వేముగోడు,గాజులదిన్నె తదితర గ్రామాల్లోని పత్తి పొలాల్లో వర్షం నీరు నిలిచింది.దీంతో పత్తి పంట దెబ్బతింటుందని రైతులు ఆదోళన చెందుతున్నారు.గంజహళ్లి గ్రామానికి చెందిన వలి,ఐరన్‌బండ గ్రామానికి చెందిన ముల్ల ఖాజా పొలాల్లో వర్షం నీరు నిలిచింది.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల,ఎమ్మిగనూరు,నందవరం మండల పరిసరాల్లో గత మూడు రోజులు నుంచి ప్రతి రోజు వర్షం కురియడం పత్తి,ఉల్లి,వేరుశనగ పంటలు,తడిసిపోయి రైతులకు నష్టం కలుగుతుంది,నియోజకవర్గంలో పత్తి 20వేల హెక్టార్లు,6వేల హెక్టార్లలో ఉల్లి,5వేల హెక్టార్లలో వేరుశనగ పంటలు సాగు చేశారు.అయితే వర్షం కారణంగా పత్తి పంట పొలాల్లో వర్షపు నీరు,నిలవడంతో పంట కుళ్లిపోవడమే గాక వైరస్ సోకడంతో ఆకులు పసుపచ్చగా మరిపోతున్నాయి.పట్టిన కాయలు రాలిపోవడమేగాక పూల సైతం రాలిపోతుందని రైతులు తెలుపుతున్నారు.ఉల్లి పంటకు నీరు ఎక్కువ కావడంతో మజ్జిగ తెగులు సోకడంతో రైతులు లాబోదిబో మంటున్నారు.వేరుశనగ పంట వర్షాలు కురియడంతో పంట పూర్తిగా తడిసిపోయి విత్తనాలు మొలక్కలు వస్తున్నాయని అన్నారు.అలాగే విత్తనాలు తడిసివి మార్కెట్‌లో ధర పలకడం లేదన్నారు.

**-వేరుశనగ సాగు చేశా ముల్ల ఖాజా ఐరన్‌బండ రైతు**

తనకున్న రెండెకరాల్లో వేరుశనగ పంట సాగు చేశాడు.వేరుశనగ పంట కొత్త సమయంలో వర్షాలు కురియడంతో పంట పూర్తిగా నష్టం వటిల్లిందని రైతు ఖాజా ఆందోళన వ్యక్తం చేశాడు.వర్షంకు తడిసిన విత్తనాలు మార్కెట్‌లో విక్రయించేందుకు వెళ్తే ధర పలకడం లేదన్నారు.మార్కెట్ ధర రూ.7200 పలుకుతుంటే వర్షంకు తడిసిన వేరుశనగ విత్తనాలు మాత్రము రూ.3500 నుంచి రూ.4000వేల వరకు ధర పలుతుందని తెలిపారు.



# ఎడతెరిపిలేకుండా భారీగా కురుస్తున్న వర్షం

**: నీట మునిగిపోయిన వరిపంట, మొక్కజొన్న**

**: పగిడ్యాల మండలంలో ఆందోళనలో రైతులు**

**పగిడ్యాల, సెప్టెంబరు 1,ప్రభాతవార్త**

బంగాళఖాతంలో ఏర్పడిన వాయిగుండం కారణణగా రెండురోజులుగా ఎడతెరిపిలేకుండా భారీగా వర్షాలు కురుస్తున్నందున వరి, మొక్కజొన్న, మినుము పంటలు నీటమనిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో వర్షం కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఊహించనిరీతిలో భారీగా వర్షం ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వరిపంట పూర్తిగా నీటముని పోయింది. ఆదేవిధంగా మొక్కజొన్న సాగుచేసిన పొలంలో భారీగావర్షంనీరు నిల్వవుండటంతో రైతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెసలు మినుము పంట సాగుచేసి పంట చేతికివచ్చి పంటనూర్పిడి కోసం ఏర్పాట్లలో ఉన్న సమమంలో అనుకోకుండా భారీగా కురుస్తున్న వర్షానికి పంట మొలకలు రావడంతో పూర్తిగా నష్టపోయామనీ రెండు రోజులు వర్షం పడకపోయివుంటే పంట ఇంటికి చేరేదనీ,



"మూల్గే నక్కపై తాటికాయ పడ్డ " చందంగా తమ పరిస్థితి నెలకొందనీ పెసలు, మినుము సాగుచేసిన రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోన ఆంజనేయనగర్ ముచ్చుమర్రి గ్రామాల మద్యఉన్న బొంగుల డ్యాం వద్ద వర్షపునీరు విపరీతంగా ప్రవహించడంతో వరిపోలం పూర్తిగా మునిగిపోయింది. దీంతో చాలా నష్టపోయామనీ కృష్ణగౌడు తెలిపారు. అదేవిధంగా రాయల చెరువులో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పొలంలో భారగిగా వర్షంనీరుచేరడంతో రెండు రోజులల్లో ఇలా వర్షం పడితే మొక్కజొన్న పంట ఏమాత్రం దిగుబడిరాకపోవడంతోపాటు పూర్తిగా నీటిలో మురిగిపోయే అవకాశంవుందనీ, అదేవిధంగా వరిపంట మాత్రం పూర్తిగా జలమయం అయిపోయిందనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది ఎకరాలలో సాగుచేసిన వరి, మొక్కజొన్న,మినుము,పెసర పంట పూర్తిగా దెబ్బతినడం జరిగిందనీ, ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. భారీగా కురుస్తున్న వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలనీ రైతులు, రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## ముస్లీంలకు ఎప్పుడు అండగా ఉండేది చంద్రబాబునాయుడే



**నంద్యాల, సెప్టెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి**

ముస్లీం మైనార్టిలకు నిత్యము అండగా ఉండేది ఒక్క చంద్రబాబునాయుడేనిన న్యాం శాఖ మంత్రి యన్‌యండిఫరూక్ అన్నారు అదివారాము నంద్యాల సాయిబాబా నగరు కుబ్రా మశీదు నందు అదివారము రాష్ట్ర మైనార్టి మరియు న్యాయ శాఖ మంత్రి యన్‌యండివ ఫరూక్‌కు అబినంద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నందా ్యలీమూముల సంగ: అద్యక్షడు అంజద్ బాష అద్వర్యంలో నిర్వమించారు. ఈస ందర్బకముగా వారు మాట్లాడుతూ 40ఏళ్ల రాకీయల చరిత్రలో ఎటువంటి మచ్చలేని నాయకుడు యన్‌యండి ఫరూక్ అన్నారు. రాష్ట్ర మైనార్టి శాఖ న్యాయశాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టి అభ్యున్నతికి టిడిపి పార్టి కటుబడిగ ఉందని అన్నారు. ముస్లీల ముస్లీంల శ్రేయస్స కొరకు దుల్హన్ పథకము ప్రవేషపెట్టి 50వేల రూపాయల అందించడము జరగిందన్నారు. దానిని లక్షల రూపాయలు చేస్తామన్న మహానుబావుడు అ పథకము అమలు చేయలేదని ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం లక్ష రూపాయలు ఇవ్వడము జరుగుతందన్నారు. అదేవిదమగూ పవిత్ర హా యాత్రకు వెల్లె వారికి లక్ష రూపాయలు సబ్సిడీ ఇవ్వడము జరుగుతుందన్నారు. చంద్రబాబు చేసేదిఏ చెబుతాడు చేస్తాడని అది అమలు చేస్తారన్నాపరు. దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన ఒక చట్టంపై చంద్రబాబు సరైన నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అనంతరము నంద్యాల ఇమూలు యన్ండి ఫరూక్‌ను ఘనంగా సన్మానించారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ**



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 1,ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. జూపాడుబంగ్లా ప్రాదజమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు, విషజ్వరాల నియంత్రణకు అవసరమైన మందులను అందుబాటులో వుంచుకోవాలన్నారు. వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయ పాలన పాటించాలని, ఆస్పత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలందించాలని తెలిపారు. తాగునీరు. ఆహారం తీసుకునే విషయంలో జాగ్రత్తలు వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రత పాటించేలా వివరించాలన్నారు. గ్రామాల్లో ప్రతినిదిజ్యం పారిశుద్ద్య, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రతపై ఆరోగ్య కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల కారణంగా అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని,వ్యాదులు సోకకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నీటి వనరుల వద్ద క్లోరినేషన్,మురుగు గుంతల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. వైద్యసిబ్బంది గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉ ంటూ వైద్యసేవలందిచాలన్నారు. ప్రాదజమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్యాధికారిని ఆదేశించారు. మాతశిశు మరణాలు జరకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అస్పత్రిలో కాన్పులు చేసేందుకు అవసరమైన పరికరాలకు నివేదిక పంపేతే వాటిని వెంటనే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో పిచ్చి మొక్కలను రెండు రోజుల్లో తొలగించి మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్యాదికారి గంగాధర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా వనమహోత్సవ కార్యక్రమంలో బాగంగా డిఎంహెచ్ఓ ఆస్పత్రి ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారి గంగాధర్, హెల్త్ సూపర్‌వైజర్ రాముడు, స్టాఫ్‌నర్సులు పుస్ప, సరిత,రమణమ్మలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచార ప్రయత్నం

**అవుకు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః**

అవుకు మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అదే గ్రామానికి చెందిన ప్రభుదాసు అనే వ్యక్తి ఆదివారం అత్యాచార ప్రయత్నానికి పాల్పడగా అది గమనించిన స్థానికులు నిందితున్ని పట్టుకొని దేహశుద్ధి చేశారు. నిందితున్ని తాళ్ళతో కట్టెసి పోలీసులకు అప్పగించారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు.

## వరద ప్రభావిత గ్రామాలను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**కొత్తపల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరదలు మొదలయ్యాయి. ఈవరద ప్రభావిత గ్రామాలను, పంట పొలాలను ఆదివారం నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పరిశీలించారు. మండలంలోని దుద్యాల, నందికుంట, ఎం లింగాపురం, శివపురం మద్యలోని ఎద్దులేరువాగును పరిశీలించారు. దుద్యాల గ్రామంలో వరద ప్రభావిత ఇళ్ళల్లోకి వెళ్లి బాధితులను పరామర్శించారు. వరదనీరు చేరి నష్టపోయిన బాధితులకు మిద్దెలు దెబ్బతిన్న వారికి అధికవర్షాల కారణంగా దెబ్బతిన్న పంట రైతులకు ఏవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అదేవిధంగా ఎద్దులేరువాగు సమస్యను ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి హై లెవెల్ వంతెన ఏర్పాటుకు కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపురెడ్డి, నాయకులు రఫీ, నాగేశ్వర్‌రావు, మారెన్న, రమేష్, ఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు 45ఏళ్లలో నేడు 74 సంవత్సరాల్లో సియం..

**: నేటికి 29 సంవత్సరాలు సియంగా**

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 1,ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 45 సంవత్స రాలు నాడు సెప్టెంబరు 1వ తేది సియం ప్రమాణము చేశారు నేడు 74సంవత్స రాల్లో కూడా సియంగా ఉన్నారని రాష్ట్ర తెలుగు దేశం పార్టి కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి అన్నారు. అదివారము అయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు 1995 సెపెంటబరు 1వ తేదిన తొలిసారిగా ఉమ్మడి అంద్రప్రదేశ్ ముఖ్యమంత్రిగటా ప్రయాణ స్వీకారము చేశారు.నాల్గున్నర దశాబ్దల రాజకీయ ప్రస్థానములో ఎన్నో మైలరాయి అయన అందుకున్నారని చెప్పారు. చిన్న వయస్సులోనే అంటే 28 ఏళ్లకే ఎమ్మెల్యే గా ఎన్నికై 30ఏళ్ల వయస్సులు మంత్రిగా కొనసాగారు. అటు తర్వాత 45 సంవత్సరాల్లో ముఖ్యమంత్రిగా ప్రయాన స్వీకారము సెప్టెంబరు 1వ తేదిని మొదటి సారిగా చేశారు.ప్రస్తుతము 74 స ంవత్సరాల వయస్సులు నాల్గవసారి ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టారని అయన చెప్పారు.ఇలాంటి అవకాశము అరుదుగా కొంత మందికి మాత్రమే దకు ్కతుంది అలాంటి వ్యక్తులు చంద్రబాబునాయుడు మొదటి వ్యక్తిని చెప్పారు.

## వర్షాబావ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి:ఈఓ పెద్దిరాజు

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్01, ప్రబాతవార్త**



ఎడతేరిపి లేకుండా కురుసు ్తన్న బారివర్షాల పరిస్థితులపై భక్తులు, క్షేత్రవాసులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని శ్రీశైలదేవస్థానం ఈఓ దంతులూరి పెద్దిరాజు ఆదివారంనాడు పునురు ద్ఘాటించారు.క్షేత్ర పరిపాలనా కార్యలయ భవనంలోని సమావేశ మందిరంలో అయా విభాగాల యూనిట్ ఆదికారులు,డిఈఓ,ఆలయ ప్రధానార్చకులు,సీనియర్ వేదపండింతులు, ఈఈలు,పర్యవేక్షకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ భారి వర్షాల కారణంగా క్షేత్రాన్ని సందర్శించే భక్తులకు మరియు స్థానికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు,వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు నిరంతరం ప్రత్యేక కంట్రోల్ రూం నిర్వహణా,దేవస్థానం డారి ్మటరీలో భక్తులకు ఉచిత వసతి కల్పన,తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈక్రమంలోనే దేవ స్థానం పరిదిలో తగు సహాయక చర్యలు చేపట్టేందుకు అన్నప్రసాదవితరణ భవన ప్రాంగణంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏదైన అత్యవసరమైన సమయంలో కంట్రోల్ రూంకు ఉన్నా ఫోన్ నెంబర్ 08524-293015 ద్వారా దేవస్థానాన్ని సంప్రదించవచ్చునని పేర్కన్నారు. వర్షాబావం తగ్గుముఖం పట్టేవరకు అధికారులందరు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని అన్నారు.

## ఎడతెరిపి లేని వర్షాలతో పొంగిన వాగులు

**-నిలిచినపోయిన రాకపోకలు**

**కొత్తపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్తః** మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లాయి. శివపురం నుండి ఎం లింగాపురం వెళ్లె దారిలో పెద్దవాగు పొంగడంతో 10 గ్రామాల ప్రజలు కొత్తపల్లి మండల కేంద్రానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే ఎదురుపాడు నుంచి గోకవరం వెళ్లె దారిలో నల్లవాగు పొంగి రాకపోకలు అగిపోయాయి. దుద్యాల సమీపంలో కుమ్మరి కుంట, భవనాశి వాగు పొంగి ముస్లీం కాలనీలోకి నీరు చేరింది. దాంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దుద్యాల సమీపలోని కుమ్మరి కుంట, ఇసుకవాగు పొంగడంతో ఎదురుపాడు, కొక్కెరంచ, కొత్తమాడుగుల గ్రామాలకు రాకపోకలు అగిపోయాయి. నల్లవాగు దాటేందుకు వెళ్లెందుకు వెల్లిన రెండు ద్విచక్రవాహనాలు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. వెంటనే స్థానికులు తాడు వేసి వారిని సురక్షితంగా పైకి లాగారు. పంటలు నీటమునిగాయి. దీంతో పంటలు దెబ్బతింటాయని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కూలిన విద్యుత్ స్థంబాలు - తప్పిన ప్రమాదంః** కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు గ్రామంలో బేతేశ్వర ఆలయ సమీపంలో ప్రధాన రహదారిపై శనివారం మధ్యాహ్నం అకస్మాత్తుగా 7 విద్యుత్ స్థంబాలు నేలకూలాయి. ఆ సమయంలో ఏవరు రహదారిపై లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అధికారులు స్పందించి త్వరగా స్థంబాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## అకాల వర్షాల కారణంగా పంటలు నీటిముంపుకు గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**- రైతులు అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి : ఏఓ పవన్ కుమార్**

**వెలుగోడు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్తః**

వెలుగోడు మండలం బోయరేవుల, మోత్కూరు గ్రామాల్లో ఏఓ పవన్‌కుమార్ వరి పంట పొలాలను పరిశీలించి వెలుగోడు మండలంలో గడిచిన రెండురోజుల నుంచి 105 మి.మి. వర్షపాతం నమోదు అయిందని ఈ అకాలవర్షాలకు పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ తెలిపారు. పెరుగుదల దశలో వరిపైరు నీటముంపుకు గురైతే పొలంలో ముంపునీటిని విలైనంత త్వరగా బయటకు పంపాలి. ఎకరానికి 30 కిలోల యూరియా, 15 కిలోల ఫోటాష్ ఎరువులు పైపాటుగా వేయాలని ఏఓ రైతులకు సూచించారు. వరిలో పాముపొడ తెగులు ఉధృతి ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. ఈతెగులు వరిలో దుబ్బుచేసే దశ నుండి ఆకులపై మచ్చలు ఏర్పడి క్రమేనా పెద్దదయి పాముపొడ మచ్చలుగా మారుతాయి. ఉధృతి ఎక్కువ అయితే మొక్కలు ఎండి వాడిపోతాయి. దీని నివారణకు ప్రోపి కొనజోల్ 1 మి.లి. లేక హెక్సాకొనజోనల్ 2 మి.లీ నీటికి కలిపి దుబ్బుకు తగిలేలా 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని అలాగే వరిలో అగ్గితెగులు ఉధృతికి ఈ వాతావరణం అనుకూలంగా ఉంది కాబ్బటి అగ్గితెగులు సోకినప్పుడు ముదురు ఆకులపై నూలి కండే అకారంలో గోదమరంగు మచ్చలు వచ్చి ఆకులు ఎర్రబడతాయి. క్రమేపి మచ్చలు కలిసిపోయి పంట ఎండిపోయినట్లు ఉంటుంది. దీని నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాం, కసుగా మైసిన్ 2 మి.లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ ్బది నాగలింగం, రైతులు రామలింగారెడ్డి, పరుశురాం పలువురు పాల్గొన్నారు.

